విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 3 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

హత్య కేసులో అసలు దోషులను అరెస్ట్ చేయరా.?

- యాదవాపురంలో శ్రీనివాసులు యాదవ్‌ను హత్య కేసులో తాత్సారం ఎందుకు.?
- వైసిపి ప్రభుత్వంలో హత్య చేస్తే కూటమి ప్రభుత్వంలో కూడా బాధితులకు న్యాయం జరగలేదు
- ఘటనలో సస్పెండైన సునీల్‌కుమార్ రెడ్డి బాధితులను రాజీకి రావాలంటూ ఒత్తిళ్లు
- సామాజిక వివక్షతపై సమరశీల పోరాటం
- గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - కడప రూరల్: కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యాదవపురం గ్రామానికి చెందిన ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు కుమారుడు ఆదిమూలం శ్రీనివాసులు యాదవ్ 2024 ఏప్రిల్ 2వ తేదీన పొలంలో నీళ్లు కట్టుకుంటుండగా ఆధిపత్య కులాలకు చెందిన కొంతమంది

2లో

ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర - ప్రొద్దుటూరు: ప్రజల ఆరోగ్య సంరక్షనే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కొత్త పల్లె పంచాయతీలోని కానపల్లె గ్రామంలో హెల్త్ క్లినిక్, గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రముల సముదాయాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం రూ.4500 కోట్లు కేటాయించామని, అలాగే ఉచిత క్యాన్సర్ పరీక్షలు అన్ని హెల్త్ క్లినిక్ లలో నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు ఈ ఉచిత క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. రోజు రోజుకు క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని తప్పనిసరిగా ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని

2లో

పేదవాని ఫ్రిడ్జ్‌కు పెరిగిన గిరాకీ

తరాలు మారుతున్నా సంప్రదాయ మట్టి పాత్రల ఉపయోగం నానాటికీ విలువ పెరుగుతూ వస్తోంది. ప్రస్తుత తరుణంలో ప్లాస్టిక్ ఉపయోగం పెరుగుతోంది. కానీ వేసవిలో మట్టి కుండల, పాత్రల వినియోగం పెరుగుతోంది. వేసవిలో అందరూ మట్టికుండలపై ఆసక్తి చూపుతున్నారు..

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు

భానుడు తన ప్రతాపాన్ని చూపడటంతో బిందెలో నీరు ఎంత తాగిన దాహం తీరని పరిస్థితి. దీంతో పేదవాడి ఫ్రిజ్‌గా పిలువబడే మట్టికుండలకు డిమాండ్ బాగా పెరిగింది. చల్లటినీటి కోసం మట్టి కుండలను ఆశ్రయిస్తున్నారు. నీళ్లను చల్లగా ఉంచడం తో పాటు రుచిగా ఉండడంతో వీటికి డి మాండ్ పెరిగింది. ప్రొద్దుటూరు పట్టణంలో పలు చోట్ల కుండల విక్రయాలు సాగిస్తు న్నారు. చిన్న కుండ రూ.150, పెద్ద సైజు రూ.250 నుంచి 300వరకు ధరలు పలుకుతున్నాయి. సహజ సిద్ధమైన మట్టితో తయారు చేసిన కుండలో నీరు ఆరోగ్యా నికి మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కుండల్లో పలు రకాల కుండల అమ్మకాలు సాగుతున్నాయి. అన్నీ మట్టి కుండలు అయినప్పటికీ వాటి ఆకారా ల్లో మార్పులు బట్టి అమ్ముతు న్నారు. ఎండా కాలం వచ్చిందంటే అన్ని వర్గాల ప్రజలు తమ వ్యవహారిక కార్యకలాపాల్లో ఎంతో కొంత మార్పులు, చేర్పులు చేసుకోక తప్పనిసరి పరిస్థితి. ఫ్రిజ్ కొనుక్కోనే ఆర్థిక స్థోమత లేక

2లో

పశువుల నీటితొట్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి గ్రామం పరిధిలోని శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ

3లో

అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

- రెవెన్యూ చట్టాలు, మార్గదర్శకాలపై అవగాహన ఉండాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర - రాజంపేట: రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో... రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్

శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్

2లో

గిన్నీసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో 'మెప్మా'కు చోటు

2లో

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా విజయవాడ నుంచి వచ్చిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, వరల్డ్ రికార్డు యూనియన్ వారు వైయస్సార్ కడప జిల్లాకు అందచేసిన 3 రకాల ప్రపంచ రికార్డులను కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం మెప్మా పీడీ కిరణ్ కుమార్, సిబ్బందితో కలిసి అందుకోవడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా మార్చి 8వ తేదీ నాడు ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉత్పత్తులకుపైగా అమ్మకం

కడప నగర సమగ్రాభివృద్ధికి సిపిఐ ఉద్యమం

- టిడ్కో ఇళ్ళు, ఇళ్ల స్థలాలకై 7న కలెక్టరేట్ వద్ద సామూహిక నిరాహార దీక్షలు
- నగర కార్యవర్గ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ

విశాలాంధ్ర - కడప రూరల్: రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ఈనెల 7వ తేదీన సామూహిక నిరాహార దీక్షలు చేపట్టినట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ పేర్కొన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ కడప నగర సమగ్రాభివృద్ధి కోసం పాలక ప్రభుత్వాల నుండి నిధుల కేటాయింపులకై సిపిఐ ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు వారు తెలిపారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో నగర అభివృద్ధికి ఇంతవరకు ఏ విధమైన నిధుల కేటాయింపులు లేకపోవడం

2లో

హత్య కేసులో అసలు దోషులను అరెస్ట్ చేయరా.?

అత్యంత కిరాతకంగా పారలతో కొట్టి చంపేసి ఏడాది అయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని హత్య చేసిన వారిని శిక్షించే వరకు బాధితులకు న్యాయం చేసే వరకు సామాజిక వివక్షతగా పరిగణించి సమరసిల పోరాటాలకు సమాయత్తం చేస్తామని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా పెండ్లి మర్రి మండలం చిన్న దాసరిపల్లె పొలంలో సర్వే నంబర్ 139/3లో 5.77ఎకరాల భూమిని ఆదిమూలం చిన్న సుబ్బారాయుడు కొనుగోలు చేశారు. వీరు కొన్న భూమిలో పెద్ద గురివిరెడ్డి గారి నాగ పుల్లారెడ్డికి 77సెంట్లు వస్తుందని ఎటువంటి పత్రాలు, ఆధారాలు లేకపోయినా కులాధిపత్యంతో అధికార పార్టీ అండదండలతో భూమిని గుంజుకోవాలని ప్రయత్నాలు చేసేవారు. లెక్కపెట్టి భూమి కోనుగోలు చేసిన ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు ను భూమిని సాగు చేసుకోకుండా అడ్డుకోవడం, సర్వే చేయించడం కోసం డబ్బులు చెల్లించి దరఖాస్తు చేసిన సర్వే చేయకుండా పోలీసుల, రెవిన్యూ అధికారుల అండదండలతో అడ్డుకుంటూ వస్తుండేవారు.అంతే కాక చిన్న

సుబ్బారాయుడు కుటుంబం సభ్యులను చంపుతామని బెదిరించేవారు నాగపుల్లా రెడ్డి దౌర్జన్యాలకు పెండ్లి మర్రి పోలీసులు, రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతూ వచ్చారు ఈ విషయంపై ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు జిల్లా కలెక్టర్ వారికి రెవెన్యూ అధికారులకు జిల్లా పోలీసు అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన ప్రాణహాని ఉందని రాతపూర్వకంగా విన్నవించిన పోలీసులు నాగపుల్లారెడ్డి వారికి సహకరిస్తూ వచ్చారు.చివరికి చిన్న సుబ్బారాయుడు పెద్ద కుమారుడు ఆదిమూలం శ్రీనివాసులు ను అత్యంత కిరాతకంగా చంపేశారు. ప్రభుత్వం యంత్రాంగం సక్రమంగా పనిచేసే ఉంటే

ఈరోజు శ్రీనివాసులు యాదవ్ హత్య జరిగేది కాదు. ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను పోలీసు యంత్రాంగాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకుని అప్పటికి అధికారంలో ఉన్న వైసిపి పార్టీ, కమలాపురం ఎమ్మెల్యే, ఎంపీ అండదండలతో కుల అహంకారంతో ఈ హత్య చేశారు అనేది స్పష్టంగా ప్రజలందరికీ తెలుసన్నారు.

చంపేసి సంవత్సరం అవుతున్నా నిందితులను పట్టుకోలేదు

ఆదిమూలం శ్రీనివాసులు హత్య జరిగిన సంవత్సరం కావస్తున్న ఎఫ్ఐఆర్‌లో ఉన్న 5మందిని అరెస్టు చేశారు ప్రధాన నిందితులుగా ఉన్న 1. పెద్ద గురివి రెడ్డి గారి చిన్న పుల్లారెడ్డి, 2. పెద్ద గురివి రెడ్డి గారి నాగ పుల్లారెడ్డి లను అరెస్టు చేయ కుండా కాలయాపన చేస్తున్నారు. ఈ హత్య కేసు విచారణ ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటుచేసి, విచారణ అధికారిగా ఏఎస్పీ వెంకట్ రాముడును నియమించినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బాధితులు దోషులను శిక్షించి తమకు న్యాయం చేయాలని ఎక్కడి మెట్టు లేదు, మొక్కని నేత అధికారులు లేరు అన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే శ్రీనివాసులు యాదవ్ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం జరిగే వరకు సామాజిక సంఘాలను సమీకరించి సమరశీల పోరాటాలకు సమానత్వం చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీబాదుల్లా, ఆదిమూలం వెంకటేశు (శ్రీనివాసులు యాదవ్ సోదరుడు) పాల్గొన్నారు.

పేదవాని ఫ్రిజ్‌కు పెరిగిన గిరాకీ

మొదటి పేజీ తరువాయి

పేదలు ఎండల తీవ్రతను తగ్గించుకునేందుకు ఉపయోగించే మంచి నీటిని కొత్త కుండల్లో నిల్వ వుంచుకొని సేవించడం జరుగుతూ వుంటుంది. కొత్త కుండలో నీటిని నిల్వ చేసుకోవడం వల్ల కొంత వరకు నీరు చల్లగా మారుతుంది. ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండటంతో ఇందుకు తగ్గట్టే కుండలకు గిరాకీ పెరిగింది. కుండల డిమాండ్ దృష్ట్యా కుండల తయారీదారులు కూడా కుండలను సాధారణ రోజుల్లో తయారు చేసే దానికంటే అత్యధికంగా తయారు చేస్తుండటం జరుగుతుంది. ఆర్థిక స్తోమత బాగా ఉన్న వారు సైతం చాలా మంది కుండ నీరు శ్రేష్టం అన్న ఉద్దేశంతో కుండలను వాడుతున్నారు. వారి ఇళ్ళల్లో ఫ్రిజ్‌లు ఉన్న కుండ నీరు తాగుతున్న వారి శాతం కూడా ఎక్కువే. గొంతుకు సంబంధించిన అనారోగ్య సమస్యలు ఉన్నవారు చాల మంది కుండలను ఉపయోగిస్తున్నారు. మొత్తంగా వేసవి కాలం రాకతో పలు రకాల శీతల పానీయాలకు డిమాండ్ పెరిగినట్లె కుండలకు గిరాకీ ఎక్కువైంది.

గిన్నీసు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నందు 'మెప్మా'కు చోటు

మొదటి పేజీ తరువాయి

జరపడం ద్వారా కోటి రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రణాళిక చేయడమైనది. మిషన్ డైరెక్టర్, మెప్మా వారు వైయస్సార్ కడప జిల్లాకు 13,258 ఉత్పత్తుల పైగా అమ్మకం జరపడం ద్వారా సుమారు 5లక్షలు రూపాయలకు పైగా ఆదాయం సంఘ సభ్యులకు వచ్చేలా చేయుటకు ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేశారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి ప్రభుత్వం ఇప్పటివరకు 4 కోట్ల 10లక్షల మందికి ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిం చామని 1లక్ష 70వేల కేసులు పరిశీలనలో ఉండగా 10శాతం క్యాన్సర్ పాజిటివ్ కేసు లు గుర్తించడం జరిగిందన్నారు. క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్యాన్సర్ పరీక్షలు ఉచితంగ చేయిస్తున్నదని అన్నారు. కానపల్లె గ్రామంలో అన్ని సముదాయాలు ఒకే చోట నిర్మించడం ఎంతో ఎంతో ఆనంద దాయకం అన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఆలోచన, ఆచరణ లేకపోవడం ప్రభుత్వ సముదాయాలు పూర్తి చేయలేక పోయిందని అన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిధులు పక్కదారి పట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పీ4 విధానాన్ని అమలు పరిచేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో దుర్మార్గమైన పాలనను తరిమి కొట్టి అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇంత సహకారం అందిస్తున్న గ్రామీణ ప్రాంతాలలో 10 శాతం ప్రజలు ఇంకా దుర్భరమైన పరిస్థితులలో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 విధానాన్ని అమలు పరచి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీ.ఎస్ ముక్తియార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషన్ రెడ్డి, కొత్తపల్లె ఎంపీటీసీ గోపాల్, అర్డీఓ సాయి శ్రీ, మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికీ కాంగ్రెస్‌తోనే..

నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప నగర అధ్య క్షుడి పదవికి పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేసినట్లు వచ్చే పుకార్లను నమ్మ వద్దని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ స్పష్టం చేశారు. షర్మిలమ్మ ఆధ్వర్యంలో తాను ఎప్పుడు సైనికునిగానే పనిచేస్తానని ఆయన వివరించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రాజీనామా చేసినట్లు కొన్ని పత్రికలలో (విశాలాంధ్ర కాదు) వార్తలు రావడం జరిగిందని ఆ వార్తలకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో షర్మిలారెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంటామని ఆయన వెల్లడించారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోదీ ధ్యేయంగా పెట్టుకున్నాడని వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు హమీద్, దినకర్ రెడ్డి, కమాల్, జబ్బార్, అబీద్, మున్నా, రహమతు ల్లాఖాన్, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

కడప నగర సమగ్రాభివృద్ధికి సిపిఐ ఉద్యమం

మొదటి పేజీ తరువాయి

దారుణమన్నారు. కుర్చీల కుమ్ములాటలో నగరాభివృద్ధి అంశాలు నగరపాలక జనరల్ బాడీ సమావేశంలో చర్చలు జరపకుండా, సమావేశాలు సక్రమంగా నిర్వహించకుండా మొక్కుబడిగా స్టాండింగ్ కౌన్సిల్ నిర్వహించుకుంటూ మమ అనిపిస్తున్నారని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా అధిక ధరలు, పన్నుల భారం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తొమ్మిది నెలల కూటమి పాలన లో పింఛన్ల పంపిణీ మినహా మరో ఏ ఇతర సంక్షేమ కార్యక్రమం లేదన్నారు. ఎన్నికలప్పుడు కూటమి ప్రభుత్వం చెప్పిన మూడు సెంట్ల,2 సెంట్ల ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలు స్వీకరణ, విచారణ, లబ్ధిదారుల ఎంపికకు ఇంతవరకు నిర్దిష్ట కార్యాచరణ ప్రభుత్వం వద్ద లేకపోవడం దారుణమన్నారు. సచివాలయాల్లో, రెవెన్యూ కార్యాలయాల్లో సిపిఐ ఆందోళనల సందర్భంగా ఇచ్చిన అర్జీలకు దుమ్మెక్కుతున్నది తప్పితే ఎంక్వయిరీ జరగలేదన్నారు. సరోజినీ నగర్, చలమారెడ్డి పల్లె వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ళకు మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు.లబ్ధిదారులకు ఇవ్వకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న లోపభుయిష్టమైన విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆందోళనలో భాగంగా ఈనెల 7వ తేదీన కలెక్టరేట్ వద్ద చేపట్టిన సామూహిక నిరాహార దీక్షలో టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు, నగరంలో 2 సెంట్ల ఇళ్ళ స్థలాలకు అర్హులైన వారందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసీ బాదుల్లా, సావంత్ సుధాకర్, మనోహర్ రెడ్డి, శంకర్ నాయక్, బ్రహ్మం, భాగ్యలక్ష్మి, మునయ్య, నరసమ్మ, పకీరప్ప, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయి లో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రెవిన్యూ అధికారులు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా డివిజన్ కు సంబంధించి మొత్తంగా 7229 ఫిర్యాదులు అందగా ఇప్పటివరకు 6982సమస్యలను పరిష్కరించారని కేవలం 247 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటిని కూడా నిర్ణీతకాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని.. ఇందులో రెవిన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్థనలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై ఫిర్యాదులు అందాయన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన 4182 దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో జిల్లాలో రాజంపేట డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని ఇందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్, తాసిల్దారులు మరియు ఇతర అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు వీఆర్వో, వీఆర్ఏలు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజుకా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ నైదియాదేవి మాట్లాడుతూ... రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ కాలువ నిండి పాఠశాల లోపలి మురికి నీరు

విశాలాంధ్ర - ముద్దనూరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న డ్రైనేజ్ కాలువ నుండి నీరు లోపలి వస్తుందని పాఠశాల విద్యార్థులు వాపోతున్నారు. గత మూడు రోజుల నుండి మురికి నీరు పాఠశాలలోకి వస్తున్నాయి, మురికి నీరు నుండి దుర్వాసన వస్తుదంతో క్రిములు, పందులు అక్కడ వచ్చి విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే డ్రైనేజ్ మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

సుండుపల్లి సంత వేలంపాట రూ.22లక్షల,20,వేలు

విశాలాంధ్ర - సుండుపల్లె: సుండుపల్లె వారపు సంత వేలం పాటను బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ మస్తాన్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం కూరగాయల వారపు సంతను పెద్ద బలిజపల్లెకు చెందిన వెంకటరమణ రూ.15లక్షల ,75 వేలకు దక్కించుకున్నారు,అలాగే వారపు పశువుల సంతను మండల కేంద్రానికి చెందిన గొడుగు నారాయణ రూ.6,లక్షల45,వేలకు వేలంలో దక్కించుకున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పశువుల సంతలో, వారపు సంతలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వసూలు చేయాలని తెలిపారు.వచ్చిన నగదును సుండుపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - యర్రగుంట్ల: స్థానిక పురపాలిక కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు పులివెందులకు చెందిన ఆదిత్య బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా ఉద్యోగ అవకాశాలు జరుగనున్నాయని మున్సిపల్ కమీషనర్ శేషఫణి తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల వయసు గల మహిళలు ఉద్యోగాలకు అర్హులని ఆయన వివరించారు. ఎంపికైన మహిళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుందని కమీషనర్ తెలిపారు. వీరికి రూ.9,181తో పాటు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శేషఫణి వివరించారు. నెలవారీ హాజరు బోనస్ కింద రూ.వెయ్యి చెల్లిస్తారని కమీషనర్ తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో పాటు చట్టపరమైన పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యుటీ సౌకర్యాలతో పాటు వైద్య సదుపాయం కూడా కంపెనీ కల్పిస్తుందని శేషఫణి స్పష్టం చేశారు. చిన్నపిల్లల తల్లులకు క్రీచ్ సౌకర్యం ఉంటుందన్నారు. కనీస విద్యార్హత 5వ తరగతిగా నిర్దేశించారని కమీషనర్ వివరించారు. వస్త్ర తయారీలో అగ్రగామిగా ఖ్యాతి గడించిన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ యాజమాన్యం కల్పించిన ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు.

ముద్దాయిల అరెస్టు: సీఐ రోషన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: అక్కానగర్‌లో ఇటీవల కత్తులతో దాడి చేసి ముగ్గురు యువకులను గాయపరచిన ఘటనకు సంబంధించి ఇరువురిని అరెస్టు చేసినట్లు కమలాపురం సీఐ రోషన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక వరదరాజుల స్వామి గుడి వద్ద వీరిని అదుపులోకి తీసుకొని దాడికి ఉపయోగించిన కత్తితో పాటు ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రోషన్ వివరించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దని మందలించినందుకు సొహెల్‌పై ముద్దాయి సల్మాన్ కత్తితో దాడి చేశాడని సీఐ తెలిపారు. ముద్దాయి తండ్రి మహబూబ్ షరీఫ్‌తో కలిసి అడ్డొచ్చిన శాబాస్, రియాజ్‌లను కత్తితో గాయపరచినట్లు రోషన్ పేర్కొన్నారు. ముద్దాయి సల్మాన్‌కు సహకరించిన తండ్రి మహబూబ్ షరీఫ్‌తో పాటు సల్మాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ఒంటిమిట్ట రైల్వే స్టేషన్లో ఎక్స్ ప్రెస్ రైలు ఆపాలి

- కేంద్ర రైల్వే మంత్రికి మిథున్ రెడ్డి లేఖ

విశాలాంధ్ర - ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ లో ఈ మార్గంలో నడిచే రైళ్లకు తాత్కాలిక నిలుపుదలకు రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్, మినిస్టర్ ఆఫ్ రైల్వేస్ అశ్విని వైష్ణవ్ కు రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డి బుధవారంలేఖ వ్రాశారు. ఇందులో తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ, గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బ్రహ్మోత్సవాల హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ఎంపీ మిథున్ రెడ్డి విన్నవించారు. రాములోరి బ్రహ్మోత్సవాలు కళ్యాణోత్సవాలకు, రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒంటిమిట్టలో హాల్టింగ్ ఇవ్వాలని ఎంపీ కోరారు.

ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థే కీలకం

- న్యాయవాద వృత్తి మహోన్నతమైనది
- సామాన్యులకు న్యాయవాదులు అండగా ఉండాలి
- కౌన్సిల్ అధ్యక్షుడు ప్రమాణస్వీకారం లో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: సామాన్యులకు న్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలని, న్యాయ వ్యవస్థ ఎంతో గొప్పదని, అలాంటి వ్యవస్థలో న్యాయవాద వృత్తి మహోన్నతమైనదని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట కోర్టు ఆవరణంలో నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ అధ్యక్షుడు హనుమంతు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఉన్నతమైన న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు పరిష్కరించిన గొప్ప న్యాయవాదులు ఉన్నారని, అందులో కేసుల్లో ఇరుక్కున్న అమాయకులు, తప్పు చేసిన వారు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతుంటారని, అయితే సామాన్యులకు అండగా నిలబడి ధర్మం వైపు నిలబడి ప్రతి న్యాయవాది న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టాలని, అలాగే సామాన్యునికి బార్ కౌన్సిల్ కూడా అండగా నిలిస్తే ఎటువంటి ఆటుపోట్లనైన సామాన్యులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, చాలామంది న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతారని, అటువంటి వారికి న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాబి పాండురాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానం, పిఆర్సీ, ఐఆర్‌పై నిర్ణయం ఎప్పుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సిపిఎస్/ జిపిఎస్ స్థానంలో ఆమోదయోగ్యమైన పెన్షన్ విధానం అమలు, 12వ పిఆర్సీ కమిటీ ఏర్పాటు, అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యంతర భృతి(ఐ.ఆర్) ప్రకటిస్తామన్న ప్రభుత్వ మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్ఎండి ఇలియాస్ భాష అధ్యక్షతన బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులుగా హాజరైన రఘునాథరెడ్డి మాట్లాడుతూ 12 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించనందున వాటి సాధన కోసం రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా 7300 కోట్లు చెల్లించారని, ఇంకనూ చెల్లించవలసిన 11వ పిఆర్సీ, డి.ఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు 23 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించి బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 2024 జనవరి నుండి ఇప్పటివరకు మూడు విడతల డీఏలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే డీఏల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, ఏ ఐ ఎస్ టి ఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి, పర్యవేక్షణాధికారి పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయవలసిన ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. పంచాయతీ రాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాల ప్రక్రియ తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే కలెక్టర్ పూల్ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జనరల్ రాళ్ళపల్లె అబ్దుల్లా, కో చైర్మన్ వెంకటసుబ్బా రెడ్డి రామచంద్ర బాబు, మాదన విజయకుమార్, శ్యామలాదేవి, శ్రీనివాసుల రెడ్డి, ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు లక్ష్మి రాజా, శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కె.సురేష్ బాబు, కె.బాల గంగిరెడ్డి, జిల్లా నాయకులు సంగమేశ్వర్ రెడ్డి, బి.రాజు, వీరాంజనేయ రెడ్డి, ఖాదర్ బాషా, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

"సీతారాముల" కళ్యాణానికి అరుదైన అక్షింతల సమర్పణ

విశాలాంధ్ర - ఒంటిమిట్ట: రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట సీతారామ కళ్యాణ మహోత్సవానికి 10బి011 బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని లిఖించి కళ్యాణం ఉత్సవంలో వినియోగించేందుకు ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాయచోటి ఆర్యవైశ్య సంఘం వారు ఒంటిమిట్ట కోదండ రామాలయానికి బుధవారం అందజేశారు ఈ అద్భుత కార్యాన్ని భక్తి నిబద్ధతతో బలస రజిని పుష్ప హౌస్ అనేక గంటలకు కృషి చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీరామ అని లెక్కించడం భక్తులను విశేషంగా ఆకర్షించింది ఈ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా ఆలయ మర్యాదల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో తయారైన యక్షింతాలను ఆలయానికి సమర్పించి ఏప్రిల్ 11న జరగబోయే సీతారామ కళ్యాణ మహోత్సవానికి వీటిని వినియోగించనున్నారు ఈ మహత్తర సేవా కార్యక్రమానికి సంఘ సభ్యులు విశేషంగా మద్దతు ఇచ్చారు ఒంటిమిట్ట ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో, మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామచంద్రునికి సమర్పించి భక్తిశ్రద్ధలతో అక్షింతలపై వ్రాసిన వారికి ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం తరఫున సత్కారం చేయడం జరిగినది.ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం వారురా యచోటి ఆర్యవైశ్య సంఘం వారికి హృదయ పూర్వక అభినందలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మనోహ పుష్పర్ బాబు, కార్యదర్శి వల్లంకొండ వెంకటసుబ్బయ్య, సభ్యులు కిరణ్ కుమార్ మరియు గౌరవాధ్యక్షులు మధుసూదన్ సంఘం సభ్యులు వారికి సత్కరించి పాల్గొన్నారు.

పశువుల నీటితొట్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతిమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పశువుల నీటితొట్లు నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పశువుల దాహార్తిని తీర్చడానికి నీటితొట్లు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఉపాధి హామీ నిధులు 33,220 రూపాయలతో 5 మీటర్లు పొడవు,2 మీటర్లు వెడల్పు, పాయింట్. 6మీటర్లు ఎత్తుతో పశువుల నీటితొట్లను నిర్మించి పశువుల దాహార్తిని తీరుస్తామన్నారు. ఇటు వంటి కార్యక్రమాలలో పశువుల యాజమానులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 5 మండలాలలో పశువుల సంఖ్యను బట్టి ప్రణాళిక బద్ధంగా నీటితొట్లను నిర్మిస్తామన్నారు.ఇలాంటి అవకాశాలను పశువుల యాజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల రఘునాథరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,మహేందర్ రెడ్డి, పిఎస్ వేణు,సాలవ రమణ రాజు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ వైసీపీ బీసీ నాయకులు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన పుటినడి బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నేటపల్లె శివరాం బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ యానాదయ్య మండిపడ్డారు చంద్ర బాబు బీసీల పట్ల తన నిజ స్వరూపాన్ని తెలియజేస్తూ వ్యక్తం చేస్తున్న వ్యవహారశైలిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ బీసీ నేతలు తెలిపారు. బుధవారం కడప నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం జిల్లాలో తమ బీసీ సోదరుడు లింగన్నను 18 మంది దారుణంగా హత్య చేస్తే కేవలం ఇద్దరిని చూపిస్తూ వారిని కేసును తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గత ఎన్నికల్లో బీసీ వర్గాలు చంద్రబాబు మాటలను నమ్మి అధికారంలోకి వచ్చేందుకు సహకరిస్తే ఆయన తీరు ఏమాత్రం సరిగా లేదన్నారు. చంద్రబాబు రాజకీయంగా భిక్ష పెట్టింది బీసీ నేత యనమల రామకృష్ణుడు కాగా, నేడు ఆయన పరిస్థితి రాజకీయంగాఅస్తవ్యస్తంగా ఉందన్నారు. తొలినుంచి బీసీలంటే చంద్రబాబుకు చులకన భావమన్నారు. ఏ పూటకు ఆపూటే బీసీలు కుల వృత్తులు చేసుకుని జీవించాలని, ఎన్నికల సమయంలో మాత్రం తనకు ఓట్లు వేసి అధికారాన్ని కట్టబెట్టాలన్నదే చంద్రబాబు ఆలోచనగా ఉందన్నారు. చంద్రబాబు వైఖరి అర్థం కాకుండా ఆయన ఇచ్చిన తప్పుడు హామీలు నమ్మి అధికారంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా టీడీపీలోని బీసీలు చైతన్యవంతులు కావాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో, వైఎస్‌పి రాష్ట్ర బీసీ కార్యవర్గ సభ్యులు బసవరాజు, బీసీ నాయకులు కొప్పుల శివ యాదవ్, గంగరాజు, ఆవుల రవికుమార్ యాదవ్, రవిచంద్ర షిండే, పార్వతీశం, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రింగ్ బావిలో పడి గొర్రెల కాపరి మృతి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండలం కోన సముద్రం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. బి మఠం మండలం రేకులకుంట పంచాయతీ టి రామాపురం గ్రామానికి చెందిన హృదయ రాజు గొర్రెలను మేపుకునేందుకు కోన సముద్రం గ్రామానికి వచ్చాడు. నీళ్లు తాగేందుకు సమీపంలో ఉన్న బావి దగ్గరికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానికుల సమాచారంతో బద్వేల్ ఏఎస్ఐ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. బావిలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. హృదయ రాజు మృతితో టి రామాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బ్రహ్మ సాగర్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ సమీపంలో ఉన్న ట్రీట్మెంట్ వాటర్ ప్లాంట్ ను పరిశీలన చేపట్టిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నం సింహారెడ్డి పరిశీలన చేపట్టారు అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ రాబోయే వేసవి ఉద్దేశించి బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుండి బద్వేల్ మున్సిపాలిటీకి రక్షిత మంచినీరు ప్రజలకు అందే విధంగా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని ఫ్లోరైడ్ వాటర్ లేకుండా ప్రజలకు రక్షిత మంచినీరు అందించే విషయంలో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బద్వేల్ మున్సిపాలిటీకి నీటిని తరలించే విషయంలో ప్రత్యేకంగా చొరవ చూపించిందని వాటర్ ఇచ్చేసే విషయంలో అధికారు లు నిర్లక్ష్యంగా వ్యవహరించద్దని ఆయన సూచించారు కావాల్సిన నీటి శుద్ధి చేసే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు ఈ విషయంపై సంబంధించిన జిల్లా శాఖ అధికారులకు తెలియజేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో, డిఈఈ, సుమన్ రెడ్డి డిపిఓ సతీష్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ డి పి బిఓ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ని గజమాలతో సన్మానించిన చంగల్ రెడ్డి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: భారతీయ జనతా పార్టీ అద్వర్యంలో రెండవ సారి ఎమ్మెల్సీ గా ఎన్నికైన సోము వీర్రాజు ను బుధవారం విజయవాడలో ని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యాలయంలో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు విటి చంగల్ రెడ్డి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ను గజమాలతో ఘనంగా సన్మానించి వీరాభిమానాన్ని చాటుకున్నారు.హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీ చాటుకున్నారు.

నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాది ఉష్ణ మండలపు పంటగా సాగు చేసిన నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేంపల్లి మండలం అయ్యవారిపల్లి గ్రామంలో నువ్వుల పంట నూర్పిడి చేస్తున్న రైతు సంజీవరెడ్డిని బుధవారం ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా నువ్వుల సాగుకు వెచ్చించిన పెట్టుబడి వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో నువ్వుల దిగుబడి రాలేదన్నారు. అరకొరగా వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర లభించక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రస్తుతం క్వింటా ధర రూ పదివేలు ఉన్నట్లు రైతు చెప్పారని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది క్వింటా ధర 13 వేల రూపాయల నుంచి 15వేల వరకు పలికిందన్నారు. ఈ లెక్కన గత ఏడాది పలికిన ధరతో పోల్చుకుంటే రైతులకు నష్టం వస్తుందన్నారు. పైగా సాగుకు వెచ్చిన ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. ఈ స్థితిలో ప్రభుత్వమే నువ్వుల రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విషయాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం స్పందించి నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెవెన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వానికి ప్రామాణికం:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: రెవిన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని రెవెన్యూ, సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సుధా ఫంక్షన్ హాల్ లో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలపై డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సదస్సు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గుర్రంకొండ తాసిల్దార్ ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల పనితీరును ప్రజలందరూ పరిశీలిస్తూ ఉంటారని రెవెన్యూ సిబ్బంది పనితీరు రాష్ట్ర పనితీరుగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో రకరకాల అనుమానాలు వస్తాయని వాటన్నిటిని ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. మార్చి 25,26వ తారీకులలో జరిగిన మూడవ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లాకు ఏడవ ర్యాంకు వచ్చిందని గౌరవ జిల్లా కలెక్టర్ గారి దిశ నిర్దేశం వాళ్ళనే ఈ ర్యాంకు మన అన్నమయ్య జిల్లా సాధించగలిగిందని ఆర్డిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు.

బ్రహ్మంగారి సన్నిధిలో జిల్లా పరిషత్ చైర్మన్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు బ్రహ్మంగారి మఠం ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం బ్రహ్మంగారి తీర్థప్రసాదాలను అందజేశారు. పూలమాలతో స్వాగతం పలికారు. వీరి వెంట బిమఠం మండల పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి ప్రత్యేక స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఈశ్వరి దేవి మఠాన్ని దర్శించుకున్నారు. ఆలయ మఠాధిపతులు ప్రత్యేక స్వాగతం పలికి ఈశ్వరి దేవికి అమ్మవారికిప్రత్యేక పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేలటూరు సుబ్బారెడ్డి, నియోజకవర్గ పంచాయతీ విభాగం అధ్యక్షులు మన్యం శంకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజా నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ వెంకట్రామిరెడ్డి, శీలం రామగురివి రెడ్డి, ముడమాల మాజీ సర్పంచ్ శీలం పెద్దిరెడ్డి, సర్పంచులు పెద్దిరెడ్డి చిన్న ఓబుల రెడ్డి, లక్ష్మీదేవి, అనంతరెడ్డి, అమీర్ భాష, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు జోగయ్య, ఎల్లటూరి శివారెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి పాల డైరీ, పసుపులేటి రామయ్య, పసుపులేటి, వెంకటేష్ ఆలీవర్, దుగ్గిరెడ్డి ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి,సభ్యులు సర్పంచులు తిప్పన నాగార్జున నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటయించాని మంత్రికి వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హోళ్లు ఉన్నాయని ఈడిగా కులస్తులకు కమ్యూనిటీ హాల్ కొరకు ప్రభుత్వం స్థలం కేటయించాలని ఈడిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామయ్య గౌడ్, సెక్రటరీ రామకృష్ణ గౌడ్, కొర్రపాటి జగన్, కొర్రపాటి సుబ్రమణ్యం, అడ్వకేట్ సంజీవ కుమార్ లు మంత్రి సత్య కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో గణనీయ సంఖ్యలో ఈడిగ కులస్తులు ఆధిక సంఖ్యలో ఉన్నారని, మా కుల వృత్తి అయినా కళ్ళు గీతకు సంబంధించి 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్ పొందే సదుపాయం ఉన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ ద్వారా సర్టిఫికెట్ మంజూరులో అలసత్వం కారణంగా చాలామంది అధికారుల చుట్టూ తిరుగుతూ అవకాశాన్ని వినియోగించుకోలేక పోతున్నారని, కావున సర్టిఫికెట్ ల మంజూరుకు అవకాశం కల్పించాలని కోరారు.

ఉత్కంఠ భరితంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని వద్దిరాల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ సుంకులంబ పరంజ్యోతి అమ్మవారి తిరునాళ్ల మహొత్సవంలో భాగంగా రెండవ రోజు న్యూ కేటగిరి విభాగంలో అఖిలభారత ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు ఉత్కంట భరితంగా సాగాయి.బుధవారం ఉదయం ఈ బండలాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్సీ చదివిరాళ్ల నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యూ కేటగిరి విభాగంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పోటీదారులకు యజమానులకు అభినందనలు తెలిపారు. పోటీలు ప్రశాంత వాతరంలో జరుగుతున్నాయని కానీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ పోటీలు ఉదయం నుండి సాయంకాలం వరకు కొనసాగాయి. న్యూకేటగిరి విభాగం విజేతలు..మొదటి విజేత బొరెడ్డి కేశవరెడ్డి పెద్దకొటాల నంద్యాల జిల్లాకు కర్నాటి రామాంజునేయ రెడ్డి 60 వేలు,రెండవ బాహుమతి సతీష్ కుమార్ రెడ్డి ఓబుళంపల్లె కడప జిల్లాకు బయికాటి గురువన్న మనువళ్ళు 50 వేలు,మూడో బహుమతి విష్ణువర్దన్ రెడ్డి బాల్లయగారిపల్లె కడప జిల్లాకు వేములపాటి హుస్సేన్ రెడ్డి మరియు శనివారపు శ్రీనివాసుల రెడ్డి 40 వేలు,నాల్గవ బహుమతి ఎస్ ఎస్ వి ట్రైడర్స్ మాల్లెలా నంద్యాల జిల్లాకు మారం రెడ్డి మహేశ్వరరెడ్డి 30 వేలు,ఐదవ బహుమతి విస్వానథ్ రెడ్డి తిప్పిరెడ్డిపల్లె కడప జిల్లాకు పెద్ద పాపిరెడ్డి మరియు చిన్న పాపిరెడ్డి 20 వేలు,ఆరవ బహుమతి భావన,కాదర్ ఖాన్ కోటాల కడప జిల్లాకు కొర్రపాటి హరి 15 వేలు,ఏడవ బహుమతి రోలిమెడం ఆలగనురు నంద్యాల జిల్లాకు షత్కారి గంగరాజు 12 వేలు,ఎనిమిదవ బహుమతి మల్లెశ్వరి మర్రివేముల ప్రాకాశం జిల్లా మైల లక్ష్మీనారాయణ 10 వేలు,తొమ్మిదవ బహుమతి నారాయణరెడ్డి నాగయపల్లె కడప జిల్లాకు రామ మోహన్ రెడ్డి 10 వ బహుమతి త్రినాథ్ రెడ్డి కనకాద్రిపల్లె నంద్యాల జిల్లాకు భారీ స్థాయిలో నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం యాంకర్ గాచిరంజీవి మరియు రవిచంద్రరెడ్డి ఆడ్మిన్స్ గా దాసరికృష్ణ, లింగాల రేవంత్,గాణి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నేతలు సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, ఉపేంద్రనాథ్ రెడ్డి, నిలికంఠ రెడ్డిక్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి,, బాలరాజు యాదవ్, వెంకట కృష్ణయ్య గౌడ్, గురవయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి నరసింహులు, బాల హుస్సేన్ రెడ్డి, శనివారపు శ్రీనివాసుల రెడ్డి, చిన్న పాపిరెడ్డి, పెద్దపాపిరెడ్డి, లక్షన్న,మల్లెల రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

దేవస్థాన అభివృద్ధికి సహకరించాలి :ఎంపిపి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖపుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం అభివృద్ధి బాటలో ముందుకు పోతుందని అందరి సహాయ సహకారాలతో దేవదాయ శాఖ, ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షులు, వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్, ముత్యాల రామ గోవిందరెడ్డి, హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షు వహించిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్ర నల్లముల నుండి భక్తులు బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వస్తుంటారని అభివృద్ధికి గతంలో దూరంగా ఉండేదన్నారు.

అప్పులు బాధతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- బి.కొత్తకోట: స్థానిక, రంగసముద్రం రోడ్, పశువుల ఆసుపత్రి దగ్గర నివాసముండు తమ్మిశెట్టి రత్నమయ్య ,వయసు 30 సంవత్సరాలు అప్పులు ఎక్కువ అవడంతో మంగళవారం రాత్రిఉరి వేసుకొని మృతి చెందారు. పోలీసులు కథనం మేరకు వెంకటరమణ కుమారుడు రత్నమయ్య ఇతనికి భార్య మరియు ఇద్దరు కుమారులు సంతానము కలరు. మృతునికి అప్పులు ఎక్కువగా చేసి అప్పులను తీర్చలేక జీవితం మీద విరక్తి చెంది తన ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్ కు పంచితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . అతని తల్లి తమ్మిశెట్టి వెంకటరమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం వారి నివాసానికి వెళ్లి పరిశీలించి మృత్యునికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

సుబ్బరాయుడు కుటుంబం సభ్యులను పరామర్శించిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని గున్నికుంట్ల గ్రామం కత్తివాండ్లపల్లెకు చెందిన టిడిపి కార్యకర్త భోజనపు సుబ్బరాయుడు భార్య లక్ష్మీదేవి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాయచోటి టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక ప్రచార కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్య కారణాలపై ఆరా తీశారు. ఆయన వెంట మాజీ ఎంపిటీసీ బలరాం టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ అమలు చేస్తే పి4 అవసరం లేదు

డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పేరుతో అధికారాన్ని కైవసం చేసుకున్న కూటమి ప్రభుత్వం ఆ సూపర్‌సిక్స్ పథకాలను సక్రమంగా అమలు పరిస్తే పేదరికాన్ని నిర్మూలించవచ్చని సూపర్‌సిక్స్ పథకాల నుంచి తప్పించుకునేందుకు పి4 అనే కొత్త ఎత్తుగడను ముందుకు తీసుకువస్తోందని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి కూటమి ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో కడప సమన్వయకర్త బండి జకరయ్యతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం సూపర్‌సిక్స్ పథకాలు హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు పి4 పేరుతో యూటర్న్ తీసుకోవడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కరువు మండలాలుగా అత్యంత కరువు పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న చక్రాయపేట, వేముల, కమలాపురం మండలాలను కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. ముస్లింల కోసం వారి అభ్యున్నతి కోసం వక్ఫ్ చట్టాన్ని తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాంట్లో సవరణల పేరుతో ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆమె విమర్శించారు. దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆమె వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ప్రమాదమా లేక హత్య అనే దానిపై స్పష్టమైన నిజాలను వెల్లడించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి, అబ్దుల్ సత్తార్, మామిళ్లబాబు, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నాగేంద్ర ప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్)లో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన డాక్టర్ మీసర గండ నాగేంద్ర ప్రసాద్ బుధవారం ఘన సన్మానం అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, శ్రీదేవి దంపతులను శాలువా, గజమాలలు, జ్ఞాపికలు, పంచరత్న పద్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు, కవి, గంగసపల్లి వెంకటరమణ, రాష్ట్ర వ్యాయామ విద్య పరిశీలకులు భానుమూర్తి రాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు జీవీ నారాయణరెడ్డి, నందలూరు రాజంపేట పుల్లంపేట ఒంటిమిట్ట మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ, రఘునాథరాజు, చక్రధర రాజు, ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రమణయ్య శెట్టి, శివరామ ప్రసాద్, సుచరిత,ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారు

మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గమైన పాలన దేశంలో కొనసాగిస్తున్నారని నల్ల చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గం అని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష ఘాటుగా విమర్శించారు. ప్రధాని మోడీ దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఈరోజు బ్లాక్ డేగా పరిగణించాలన్నారు. బుధవారం సాయంత్రం తన నివాసంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజాద్ భాష మాట్లాడారు.లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ 2025 నూతన బిల్లు తీసుకుని రావడం జరిగింది అన్నారు.దీన్ని నిరసిస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నాయకులు నిరసన తెలిపారు అన్నారు. దేశంలోని ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా ఈ బిల్లు ప్రవేశ పెట్టారు అన్నారు.రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నల్ల చట్టాన్ని తీసుకుని రావడం దుర్మార్గం అన్నారు.దేశంలో అన్ని వర్గాలు, కులాలు, మతాల కు అతీతంగా కలిసి మెలిసి ఉన్నారు.అలాంటి దేశంలో మతాలకు, కులాల మధ్య మనస్పర్ధలు, గొడవలు సృష్టించాలని చూస్తున్నారు అని అన్నారు.స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే గా పరిగణించాలి అన్నారు.కుల,మత బేధాలు లేకుండా సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగం లో అంబేద్కర్ రాసారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ వ్యతిరేక బిల్లును తీసుకుని రావడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.ముస్లిం, మైనార్టీ వర్గాల ప్రజలను అణగదొక్కాలని చూడటం దుర్మార్గం అని అన్నారు.1954 లో వక్ఫ్ చట్టం మన దేశంలో అమల్లోకి వచ్చింది అని తెలిపారు.కేవలం ముస్లిం ,మైనార్టీలను ఇబ్బంది పెట్టేలా చట్టాలను తెస్తున్నారు అని విమర్శించారు.దేశంలో దాదాపు 9 లక్షల ఎకరాలు వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్నాయని కేంద్ర మంత్రి చెప్పారు.వక్ఫ్ కి ఇచ్చిన భూములు తమ పూర్వీకులు ఇచ్చారు అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు కు ఇవ్వలేదు అన్నారు.కేంద్ర మైనార్టీ మంత్రి కిరణ్ రిజుజు తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి అని అన్నారు.రాజకీయ లబ్ధి కోసం మతాలను, కులాలను చీల్చాలని చూడటం దారుణం అన్నారు.ఈ బిల్లును పార్లమెంట్ లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం బాధాకరం అన్నారు.టీడీపీ ఎంపీలు బిల్లుకు ఆమోదం పలకడం దారుణం అన్నారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు బీహెచ్ ఇలియాస్, షఫీ, ఆజం, మైనార్టీ జమీల్, మాస్టర్ అహమద్, పవర్ అల్తాఫ్, అలీ అక్బర్, షంషీర్, తదితరులు పాల్గొన్నారు.

తారకరామ నగర్‌లో విలీన తరగతులను కొనసాగించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం తారకరామ నగర్ లోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలను యథావిధిగా కొనసాగిస్తూ 3,4,5 తరగతులను చేర్చాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తారకరామ నగర్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ గతంలో సుమారు 70 మంది విద్యార్థులతో పాఠశాల కళకళలాడుతూ ఉండేదని వైసిపి తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో 3,4,5 తరగతులను దూరంగా ఉన్న చెమిమియా పేట పాఠశాలకు తరలించారన్నారు. స్థానికంగా ప్రజలందరూ కూలి పని చేసుకుంటూ జీవించేవారు కాబట్టి మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న విప్లవాత్మక మార్పుల్లో భాగంగా చెమిమియాపేటలో ఉన్న 3,4,5 తరగతులను తిరిగి తారకరామా నగర్ లోనే ఉంచేలా చేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు అందుబాటులో విద్య ఉండేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో తారకరామా నగర్ విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు

మైదుకూరు అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీహరి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీహరి బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.అనంతరం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలుస్తారు.

కలెక్టరేట్ వద్ద ఎస్టీయు నాయకుల నిరసన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు ఆదినారాయణ రెడ్డి,వై సుబ్రమణ్యం, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పోకూరు బాలసుబ్రమణ్యం, కన్వీనర్ రమణ, ఓబులవారిపల్లి మండల శాఖ అధ్యక్ష కార్య దర్శులు ఆర్థిక శాఖ కార్యదర్శి ఎల్ సుబ్రమణ్యం, రామ మునిరెడ్డి, సోమేశ్వర తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత ఫింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ,డిఏ, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఓపిఎస్ అమలు తప్ప ప్రత్యామ్నాయాన్ని అంగీకరించమని తేల్చి చెప్పారు.12 వ పీఆర్సీ గడువు సమీపించి 2 సంవత్సరాలు అవుతుందని తక్షణం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఫ్యాప్టో అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

IN THE COURT OF THE HON'BLE I[st] ADDL. DIST. JUDGE, KADAPA

M.V.O.P. No.71/2023

MORAM REDDY MYSURA REDDY

- Petitioner

(Vs)

M.YASHWANTH REDDY, S/O VENKATESWAR REDDY, aged about 35 years, Hindu, driver of the car, R/o D.No. 2/8, Musalreddy gari palli, Chitlur (vi), Ramapuram (man), Annamayya district.

- Respondent No.3

NOTICE

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వాదిపై ప్రతివాది యొక్క కారు ఆక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, వాదిపై ప్రతివాది పైన దాఖలు చేసిన పిటిషను వాయిదా 15-04-2025వ తేదీన వున్నది. కావున పై ప్రతివాది 15-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు, వకీలు ద్వారా గాని, లేక ఖుద్దునగాని, పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు,
యం.రామాంజనేయరెడ్డి M.A.B.L.,
అడ్వకేట్, కడప.

B KOTHAKOTA NAGAR PANCHAYATH

'e' Procurement Tender Notice

Roc.No: 1795/2022/E1, Dt: 02.04.2025.

2nd Call Tender Notice

1. No. of Works	: 3 No's
2. T.S Amount/E.C.V. Amount	: 13.67 Lakhs
3. Bid Document Downloading Start Date	: 03.04.2025 at 11.00 AM
4. Bid Document Downloading End Date	: 11.04.2025 at 04.00 PM
5. Bid Document Submission Closing Date	: 11.04.2025 at 04.30 PM
6. Price Bid Opening Date	: 11.04.2025 at 04.45 PM
7. Name & Address of the Concerned Officer	: Commissioner, BKothakota Nagar panchayath, B Kothakota - 517370. Cell:9110510070

Further details can be seen @ 'e'procurement market place at https://tender.apeprocurement.gov.in from 03.04.2025 at 11.00 AM

Sd/-
Commissioner
BKothakota
Nagar panchayath

రైతులకు భారంగా గోకులాల నిర్మాణాలు

విశాలాంధ్ర-అట్లూరు : పాడి రైతులకు భారంగా మారిన గోకులాల నిర్మాణాలు. మండల వ్యాప్తంగా 25 గో కులాలు మంజూరయ్యాయి. అందులో 16 గోకులాల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వివిధ దశలలో 8 గోకులాల పనులు కొనసాగుతున్నట్లు ,అలాగే ఒకటి ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతుల కు భరోసా కల్పిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాడి రైతులకు ఇబ్బందులు లేకుండా రెండు, నాలుగు, ఆరు గోవులకు లేదా గేదెలను సంరక్షించే విధంగా గోకులాల నిర్మాణానికి నిధులను కేటాయించిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వీటిలో కొన్ని బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త చేతులు మీదుగా ప్రారంభించారు. అయితే ఈ గోకులాలకు నేటి వరకు ఒక్క రూపాయి బిల్లు పడలేదని రైతులు వాపోతున్నారు. అసలే రబీ సీజన్లో పంట పెట్టుబడుల రోజుల్లో సుమారు ఒక్కో గోకులానికి లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, కానీ నేటి వరకూ ఒక్క రూపాయి బిల్లు చెల్లించలేదు అని ఆ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం చేపట్టే ముందు దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని అధికారులు చెప్పారు. నిర్మాణాలు పూర్తి చేసిన నేటికీ బిల్లులు అందలేదని రైతులు వాపోతున్నారు. దీనిపై అధికారులు, నాయకులు స్పందించి పాడి రైతులకు ఆర్థిక భారం నుంచి విముక్తి కలిగించాలని రైతులు కోరుతున్నారు.

శాంతిభద్రతలే మొదటి ప్రాధాన్యత:ఎస్సై

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల పోలీసుస్టేషన్ ఎస్ఐగా యువై జయరాములు నియమితు లయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న తిమోతిని కలసపాడుకు బదిలీ చేసిన ఉన్నతాధికారులు తిమోతి స్థానంలో కడప రిమ్స్‌లో పనిచేస్తున్న జయరాములును ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల సూచనలు, సలహాల మేరకు ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి:ఎంపిడివో

విశాలాంధ్ర - వల్లూరు : గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ హరిత రాయబారులు, పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్ డబ్ల్యు పిసి కేంద్రంలో ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో వల్లూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మండలంలోని పంచాయతీ కార్యదర్శిలకు, హరిత రాయబారులకు, హరిత గార్డులకు వర్మీ కంపోస్టు తయారీపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ హరిత రాయబారులు క్రమం తప్పకుండా ప్రజల నుండి తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి సేకరించాలన్నారు. గ్రామాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, హరిత గార్డులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి తెస్తే

పరిష్కరించేందుకు కృషి చేస్తాం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిల ప్రత్యేక చొరవతో లక్కిరెడ్డిపల్లె మండలం వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రతి గ్రామంలో బోర్లు వేయించి నీటి సమస్యకు పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు టీడీపీ నాయకులు యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. దాహార్తిని తీర్చాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన దప్పేపల్లి గ్రామం కొండవాండ్ల పల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు యంపిడివో అధికారిని ఉషారాణి,ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ కిషోర్ కుమార్‌లతో కలిసి టిడిపి నాయకులు మదన్ మోహన్‌లు పర్యటించారు. అక్కడ నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను స్థానిక నాయకులు ఉమా మహేశ్వర రెడ్డి, రెడ్డయ్య రామాంజులతో పరిష్కరించారు. కొండవాండ్ల పల్లిలో ఉన్నపాటువంటి ప్రభుత్వ స్కీం బోరులో నీరు పుష్కలంగా ఉందని అదనంగా 3 నుండి 5 పైపులు ఏర్పాటు చేసినట్లయితే నీటి ఎద్దడిని నివారించవచ్చునన్నారు. సత్వరమే కావాల్సిన పైపులను ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ కిషోర్‌కు యంపిడివో అధికారిని ఉషారాణి ఆదేశించారు. పల్లెలో నీటి ఎద్దడిని నివారించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేకమైన చొరవ చూపుతున్నారని, కూటమి సంక్షేమం అభివృద్ధికి రెండు కళ్ళుగా పని చేస్తుందని వారు గుర్తు చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో వారి సోదరులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపించేలా కృషి చేస్తామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు సాయివికాస్ రెడ్డి పేర్కొన్నారు. కోడూరు మండల కేంద్రం టౌన్ లోని నరసరాంపేట కు చెందిన మేడా పిచ్చయ్య రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురి అయినందుకు వైద్యం ఖర్చుల కింద 25,000 రూపాయల చెక్ ను,వెంకటేశ్వరపురం కాలనీకి చెందిన కుంభ బాలసుబ్రమణ్యం కు 80,346 రూపాయల చెక్ ను,చియ్యవరం కమ్మపల్లికి చెందిన గడికోట చంద్రశేఖర్ కు 84,037 రూపాయల చెక్ ను, ఓబులవారిపల్లి మండలంలో 4 గురికి 2,70,943 రూపాయల చెక్ లను ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి, తనయులు సాయివికాస్ రెడ్డి చెక్ లను తీసుకుని భాదితుల నివాసాలకు వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేసి వారిలోని ఆందోళనలను తొలగించి సంతోషాన్ని నింపారు. కూటమి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, తాతంశెట్టి నాగేంద్ర, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల రఘునాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, మహేంద్రరెడ్డి, పిఎస్ వేణు, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, మారెళ్ళ రామకృష్ణ, మద్దిన గిరినాయుడు, సుబ్బరాఘవులు, కొప్పరపు అరవింద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్య కుమార్ యాదవ్‌ను సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర - మైదుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ జిల్లా పర్యటన కు వచ్చు సందర్భంగా మైదుకూరు పట్టణములో జాతీయ రహదారిపై గణ ఆహ్వానం పలికిన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు దేవేంద్ర ఘన స్వాగతము పలికారు. అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు పూలమాలవేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ రామ కృష్ణ,కిశోర్,సుధాకర్, సీను, బిపి ప్రతాప్ రెడ్డి, రాజ మోహన్ రెడ్డి,శేఖర్ రెడ్డి ,శ్రీధర్, పూర్వ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ తదితర నాయకులు అభినందనలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి స్త్రీల కోసం ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలుకొరకు 15 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కి మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు విన్నవించడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో ఉన్న గర్భిణీలు ఆధునిక వైద్య పరికరాలు లేక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పై కూడా సీఎంకి విన్నవించడం జరిగిందని మంత్రి సత్య కుమార్ తో విషయాలు తెలియ చెప్పడం జరిగింది.

పేదల ఆరోగ్యంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టంచేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పులివెం దుల నియోకవర్గానికి 37 మంది లబ్దిదారులకు రూ.11,73,566లు చెక్కులను బీటెక్ రవి చేతుల మీదుగా అందజేశారు.లబ్దిదారులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన బిటెక్ రవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి. జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర- పులివెందుల: పట్టణ పరిధి లోని రమణప్ప సత్రం బడిలో బుధవారం ఉచిత కోచింగ్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా పాలిసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ ఇస్తున్నారు. ఈ అవకాశాన్ని 10 వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,విజయానందన్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు కోరారు. కార్యక్ర మంలో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్,గంగా వరప్రతాప్ పాల్గొన్నారు.

డ్రాయింగ్ టీచరు వేణుగోపల్‌రావుకు సన్మానం

విశాలాంధ్ర- పులి వెందుల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డ్రాయింగ్ టీచరు వేణుగోపాల్‌రావుకు ఘన సన్మానం లభించింది. ఆయన పదవీ విరమణ పురస్కరించుకుని వైఎస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రావు దంపతులను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సికె వెంకటనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, శివమల్లే శ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సతీష్, విశ్వనాథరెడ్డి, శిరీష, చందన, జ్యోతి, నాగమల్లీశ్వరి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాల నడుమ నారాయణరెడ్డికి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-పులివెందుల: అశ్రు నయనాల నడుమ నారాయణరెడ్డికి బుధవారం బంధువులు, దాయాదులు కన్నీటి వీడ్కోలు పలికారు. వేంపల్లె విశాలాంధ్ర విలేకరి అమర్‌నాథరెడ్డి తండ్రి నారాయణరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామం మండలంలోని పాములూరుకు తీసుకెళ్లారు. పలువురు రాజకీయ నాయకులు నారాయణరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, టిడిపి నాయకుడు రఘునాథరెడ్డి, పులివెందుల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా మదనపల్లె కాంగ్రెస్ ఇన్‌చార్జి రెడ్డిసాహెబ్, మాజీ డిసిసి అల్లాబక్ష్, పీలేరు కాంగ్రెస్ నేత సోమశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి (మదనపల్లె)కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాయచోటి చెన్నకృష్ణ, గండి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎస్‌వి రమణ, ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బి రమణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డి, వైసిపి మండల కన్వీనరు చంద్ర ఓబులరెడ్డి, వైసిపి నేత మునీర్, టిడిపి నాయకులు డాక్టర్ డివి సుబ్బారెడ్డి, రెడ్డి కిశోర్, రమణ, ఎల్‌బిఆర్, మునిరెడ్డి, షబ్బీర్, జయరామిరెడ్డి, నిమ్మకాలయ దర్బార్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకులను కలిసిన మాజీ ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర- కలికిరి : కలికిరి మండలం లో బుధవారం పీలేరు నియోజకవర్గం వైకాపా మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి వైకాపా సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డిని కలిశారు, అదేవిధంగా అరవ వాళ్ళపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఉన్నటువంటి వైకాపా నాయకుడు న్ని కలిసి పరామర్శించారని తెలిపారు, అదేవిధంగా కలికిరి బీడీ కాలనీలో వైకాపా కార్యకర్త భాను ప్రకాష్ నూతనంగా నిర్మించిన గృహ నికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు జరిగిందని అన్నారు.అంతే కాకుండా వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం మేకలవారిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వైకాపాన్ సీనియర్ నాయకులు రెడ్డెప్ప రెడ్డిని కలిసి పరా మర్శినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు

విశాలాంధ్ర -పీలేరు: గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో ఉన్న ముస్లిం ప్రజలు తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ వాటిని పరిగణన లోకి తీసుకోకుండా నేడు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకోవడం పట్ల ముస్లింల మనోభావాలు ఘోరంగా దెబ్బతీస్తున్నారు, ఈ చర్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లోని ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు. ముస్లిం లకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు అని ,ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోదీ అజెండా అని,మైనారిటీల ప్రయోజ నాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు తెలపడం దారుణం అని అన్నారు.

వ వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించాలి

విశాలాంధ్ర-మదనపల్లె:- ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగుదేశం, జనసేన పార్టీలు వ్యతిరేకిం చాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేసారు. ముస్లింలకు అన్యాయం చేసే బిల్లుకు మద్దతు ఇస్తే ముస్లిం సమాజ ద్రోహులుగా మిగిలిపోతారని మీడియాతో మాట్లాడుతూ హెచ్చరించారు. బిల్లుకు ఎన్డీఏ భాగస్వామ్య మైన టిడిపి, జనసేన పపార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు వక్ఫ్ ఆస్తుల రక్షణ కొరకు పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని యావత్తూ ముస్లిం సమాజం కోరుతుందన్నారు. టిడిపి వక్ఫ్ సవరణ చట్టం 2024 ను పార్లమెంటు ఇరుసభలలో వ్యతిరేకించి ముస్లింలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ముస్లింల తీవ్ర వ్యతిరేకత టిడిపి, జనసేన ఎద్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభించిన అర్బన్ సిఐ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర బలిజ సంఘ సేవ సమితి ఆధ్వర్యంలో బుధవారం నూతన చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి బద్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి కొంకుల వెంకటరమణ, ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర, పెరుగు వెంకటన్న, బలిజ సంఘం మాజీ అధ్యక్షులు డివి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు సింగసాని బుజ్జ, జనసేన నాయకులు మురళి రాయల్, చిన్ని, సుబ్బారావు, దగ్గం నాగార్జున, తోట రాము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర -బద్వేలు : నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినిపై వికృత సెస్టా లకు పాల్పడిన కామాంధ ఉపాధ్యాయుడు అన్వర్ పై పోక్సో యాక్ట్ కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలనిడివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి కామంద ఉపాధ్యాయుడు అన్వర్ అదే పాఠశాలలో చదువుతున్నటువంటి 4వ తరగతి విద్యార్థినిపై తప్పుగా ప్రవర్తించడం జరిగింది.విద్యను బోధించాల్సిన ఒక ఉపాధ్యాయుడు విద్యార్థినిపై వికృత చేష్టలకు పాల్పడడం చాలా బాధాకరమని ఈ దుర్మార్గానికి పాల్పడిన అన్వర్ పై పొక్సో యాక్ట్ కేసును నమోదు చేయాలని వారు అన్నారు.

అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పాలన అవినీతి అక్రమాలు దౌర్జన్యాలను శ్రీకాంత్ రెడ్డి ఎండగట్టారు. జగన్ ఐదేళ్లలో పెద్దగా కరవు ఛాయలు కనపడలేద న్నారు. రైతుల జీవితాలు కష్టతరంగా మారాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు ఎండుతున్నాయని, ఫలి తంగా గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 6 మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనపడలేదా అని ప్రశ్నించారు. గతంలో వర్షపాత నివేదికల మూలంగా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో రాలేదని, కరవు మండలంగా చేర్చాలని తాము పలుమార్లు ప్రభుత్వాన్ని కోరమని ఆయన గుర్తు చేశారు. రైతులు బంగారాన్ని తాకట్టు పెట్టి బోర్లు వేస్తున్నారు. రైతులు ఇంత దయనీయమైన పరిస్థితులతో ఇబ్బందులు, కష్టాలు పడుతుంటే ఈ ప్రభుత్వానికి జాలి కలగదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలని, రైతులను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.

జాతీయ రహదారి పనులను ప్రారంభించండి

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించండి

ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్

విశాలాంధ్ర-చెన్నూరు : ఏళ్ల తరబడి మండలంలో జాతీయ రహదారి సమస్య అలాగే ఉందని గత 5 సంవత్సరాల నుండి మండల సమావేశాలలో చర్చించుకుంటున్నామే తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం మండల సభాభవనంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గత సమావేశాలలో జాతీయ రహదారిపై చర్చ జరగడం జరిగిందని పనులు ప్రారంభించకపోతే కేసులు నమోదు చేయమని చెప్పడం జరిగిందని అయినా కూడా జాతీయ రహదారి అధికారులలో చలనం మాత్రం కలగలేదని ఎంపీటీసీ, సర్పంచ్‌లు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ చర్చించుకున్న మాట వాస్తవమేనని ఇక మీదట ఒకసారి సమాచారం ఇచ్చి పనులు ప్రారంభించకపోతే తప్పకుండా కేసులు కట్టడం జరుగుతుందని తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు చూసుకోవాలన్నారు. పీ4 సర్వే కూడా ప్రతి అధికారి తప్పకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు, ఎంఆర్ఓ సరస్వతి, సీఐ పురుషోత్త మరాజు, ఏఈ రామలింగారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఉమామహే శ్వర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ మల్లికార్జున, ఎంపీటీసీలు నాగిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ వారీస్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సొంటం నారాయణరెడ్డి, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, తుంగా చంద్ర యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.

మూగజీవాల దప్పిక తీర్చడానికే నీటితొట్లు

విశాలాంధ్ర-లింగాల: మూగ జీవాల దప్పిక తీర్చడానికే నీటితొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఉపాధిహామీ సిబ్బంది తెలిపారు. వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ఉపాధిహామీ పథకం కింద నీటి తొట్టు మంజూరయ్యాయి. ఈ క్రమంలో లింగాలలో నీటి తొట్టి నిర్మాణానికి టిడిపి నాయకుడు సూర్యప్రకాష్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. వీలైనంత త్వరలో వీటిని పూర్తి చేస్తామని ఉపాధి సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఉపాధిహామీ సాంకేతిక సిబ్బంది సత్యానందరెడ్డి, పీటర్, ఫీల్డ్ అసిస్టెంటు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అటెండర్ షరీఫ్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-లింగాల: లింగాల జెడ్పీ హైస్కూల్లో పనిచేస్తున్న అటెండర్ షరీఫ్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ సందర్భంగా అటెండర్ షరీఫ్ దంపతులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షరీఫ్ విద్యాభివృద్ధికి అందించిన సేవలను వారు వెల్లడించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, బాబయ్య, షరీఫ్ కుటుంబ సభ్యులు మస్తాన్ భాష, రియాజ్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తులసిరెడ్డిని కలిసిన మదనపల్లె కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర-పులివెందుల: వేంపల్లిలో మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డిని మదనపల్లె కాంగ్రెస్ నాయ కులు సింగం రామకృష్ణారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాయచోటి చెన్నకృష్ణలు మర్యాద పూర్వకంగా బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. ఉమ్మడి కడప జిల్లా తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. మరింత ఓర్పుతో పార్టీ కోసం కష్టపడితే ఫలితం ఉంటుందని తులసిరెడ్డి వారికి వివరించారు. భవిష్యత్‌లో అనుచరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలను ఆయన వారికి విశదీకరించారు. ముఖ్యంగా వైసిపి, టిడిపి పాలనలో లోటుపాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజక వర్గంలోని మున్సిపాలిటీలో మరియు మండలాల్లో ప్రజల నుంచి ఏ విషయం పై నుంచి అయినా ఫిర్యాదులు వచ్చిన వాటిని సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజక వర్గంలోని ప్రజలతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లోని ఆయా సమస్యలపై భూపేష్ రెడ్డికి ప్రజలు వినతులు అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి సమ స్యలు లేకుండా వెంటనే పరిష్కరించి, ప్రజలను కార్యాలయాలు చు ట్టూ తిప్పు కోవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ పనులకు శ్రీకారం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - జమ్మలమడుగు : బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఇక్కట్లు అనే కథనం మార్చి 22వ తేదీన విశాలాంధ్ర దినపత్రిక నందు ప్రచురణ అయింది. ఈ కథనం పై స్పందించి ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తమ ట్రస్టు ద్వారా జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ నందు బస్సు షెల్టర్ ఏర్పాటుకు పనులు చేపట్టారు. బుధవారం జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి బస్సు షెల్టర్ పనులను పర్యవేక్షించారు. వేసవికాలంలో ఎండ తీవ్రతకు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డి గుర్తించారు. పాత బస్టాండ్ లో బస్సు షెల్టర్ పనులు వేగవంతంగా సాగుతూ ఉండడంతో ప్రయాణికులు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మానసిక వికలాంగుల కేంద్రంలో ఆంటీజం డే వేడుకలు

విశాలాంధ్ర - జమ్మల మడుగు : జమ్మలమడుగు మండలపరిధి లోని గూడెంచెరువు గ్రామంలో రాజీవ్ నగర్ కాలనీ నందు ఉన్న జ్యోతి మనో వికాసం కేంద్రంలో ఆంటీజం డే సందర్బంగా బుధవారం ఉదయం మానసిక వికలాంగులతో కలిసి ఆంటీజండే వేడుకలు నిర్వహించినట్లు బిషప్ సంతోష్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిషప్ సంతోష్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంటిజం డే సందర్భంగా వికలాంగులకు మరియు పేద, అనాథ పిల్లలకు ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చి డయాసిస్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పలకలు, స్వీట్స్ ంపిణి చేసారన్నారు. మా సంస్థ తరుపున అనేక పేద పిల్లలకు సహాయం చేయటం మా సంస్థ ఉద్దేశమన్నారు. ఆంటీజం డే ఇటువంటి పిల్లలు మధ్య జరుపుకోటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం జ్యోతి మనో వికాస కేంద్రం నిర్వాహకులు పాల్ సుధాకర్,చంద్రమోహన్ లను అభినదించారు. మానసిక వికలాంగులకు, పేదలకు అనాధలకు సేవ చేయటం దేవునికి సేవ చేసినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్ సుధాకర్ ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చి దయాసిస్ సెక్రటరీ రాజు (దన్నవాడ రాజు)పాల్గొన్నారు.

ముఖ్య అతిథులచే ఎంఎఎస్ఎస్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు లో రాజ్ కన్వెన్షన్ పక్కన కొత్తకోడూరు కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన బుధవారం ఉదయం మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం అద్వర్యంలో నూతనంగా ప్రారంభించిన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, మలిశెట్టి మురళీధర్ గౌడ్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర,బత్తిన ఆనంద్ యాదవ్,సిపిఐ తుమ్మల రాధాకృష్ణ, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్,యామల సిద్దేశ్వర,మంజుల, పోతురాజు సుమంత్, అంకిపల్లె భువనేశ్వర్, జుబేర్, వైసిపి నాయకులు సిహెచ్ రమేష్ బాబు,రతయ్య, రాజంపేట ఎంఆర్పిస్ నాయకులు బోజ్జా పెంచలయ్య,అరిగెల పెద్దబాబు, రేవూరి తేజ, తదితరులు అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించి ఉన్నత స్థాయికి ఎదిగాలని మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్ ను హృదయ పూర్వకంగా అబినందించి ఆశీర్వదించారు .కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఎంఎఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నగిరిపాటి నాగరాజు, కార్యదర్శి కోడూరు వంశీ, జాయింట్ సెక్రటరీ ఎలకచర్ల చంగల్ రాయులు, కోశాధికారి చిలుకూరి రామచంద్రయ్య, మండలాధ్యక్షులు ఎద్దల బాలచంగమ్మ, సభ్యులు గంపల హెమంత్,చేజర్ల వీరాస్వామి, బ్రాహ్మణపల్లి రామచంద్ర ,గడ్డం శ్రీరాములు,పెదపాటి రామచంద్ర, ఓబిలి హరి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

జిల్లా పరిషత్ చైర్మన్ గోవింద రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు తను వంతు కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని సొంత మండలాన్ని అభివృద్ధికి అధికార పార్టీ కూడా సహకరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకపడిన మండలంగా బ్రహ్మంగారిమఠం ఉందని మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామం అభివృద్ధి చేసేందుకు తను వంతు కృషి చేస్తానని తన సొంత మండలం వాసి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు చూడాలన్నారు. బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి అన్ని గ్రామాలు అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలన్నారు. ప్రజలు తన పైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయమని ఈ మండల వాసిగా ఎంపిటిసి నుండి జడ్పీ చైర్మన్ స్థాయికి ప్రజలు గెలిపించారని వారికి రుణపడి ఉండేందుకు తను వంతు సాయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండలంలో డీకేటీ,భూములను పరిష్కారాలు కొంత అక్రమణాలకు గురవుతూ తమ దృష్టికి వచ్చినట్టుని అరికట్ట వస్తున్నామని ప్రజా పంపిణీలో కూడా తమ దృష్టికి వస్తే ఆ వారిపై చర్యలు తీసుకుంటామని ఎవరైనా తమ దృష్టికి తీసుకెళ్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి మండలంలో ఉన్న గ్రామాల వారిగా పరిశుద్ధ పనులు వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామని ఎక్కడైనా పరిశుద్ధ పనుల్లో జోక్యం జరిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సునీల్ మాట్లాడుతూ మైదుకూర్ నుండి మిట్టమానపల్లెకు వచ్చే దారి పనుల కోసం ప్రభుత్వానికి నివేదికలను పంపించామని చౌదరి వారి పల్లె ,పలుగురోళ్లపల్లె, సోమిరెడ్డి పల్లె రోడ్లపై ప్రత్యేకంగా నివేదికను పంపించామని బ్రిడ్జిలు పెండింగులు పనులను పూర్తి చేసేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రోడ్లు విస్తరణలో భాగంగా త్వరలో సెంటర్ నుండి ప్రభుత్వ కార్యాయలవరకు క్లీన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్, ఏవో మల్లికార్జున, పంచాయతీరాజ్ శాఖ డిఈ మధు సర్పంచులు, ఎంపీటీసీలు, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు, హౌసింగ్ ఏఈ, నాగజ్యోతి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి, ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, విద్యుత్ శాఖ ఏఈ, రవిశంకర్,అంగన్వాడి సూపర్వైజర్, ప్రత్యూష ఉపాధి ఏపీవో, హరికృష్ణ ఈసీ జగన్మోహన్, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ లక్ష్యం వికసిత్ భారత్

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

జిల్లా అధ్యక్షులుగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 2020- 47 నాటికి కేంద్రంలో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తూ ఉత్తమ పాలన అందిస్తూ ముందుకు సాగుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు ఈ దిశగా కూటమి ప్రభుత్వంలో ఉన్న అన్ని పార్టీలు ఆ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి చేత మంత్రి హరిత కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2020 47 నాటికి అటు కేంద్రము ఇటు రాష్ట్రము లో సంపూర్ణ సంపూర్తి యువజనను సాధిస్తామని అన్నారు మోడీ బాబు పేదరికం అనేది లేకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో దేశానికి బిజెపి మాత్రమే దిక్సూచి లాంటిది అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలపై ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును వైసీపీ నాయకులకు మింగుడు పడలేదని కూటమి ప్రభుత్వం నిత్యం విమర్శలు చేయడం శోచనీయమన్నారు. బిజెపి జిల్లా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన జంగటి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బిజెపి పతిష్టకు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మన సుబ్బరాయుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ పవన్ కుమార్ లక్ష్మీనారాయణ రెడ్డి బీరం సుబ్బారెడ్డి సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సన్మానం చేశారు.

హెడ్ కానిస్టేబుల్ సతీమణికి చెక్కు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని పెనగలూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ నీరుకట్ట గురుమూర్తి మార్చి 24న గుండెపోటుతో మరణించారు. వారి సతీమణి ఎన్.అమరావతికి బుధవారం ఐడీఆర్ఎఫ్ ఫండ్ నుండి రూ.లక్ష రూపాయలు చెక్కును జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడి వారి పిల్లల చదువులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి.కృష్ణుడు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే క్లీన్ ఎయిర్ సిటీగా కడప

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో అత్యంత తక్కువ కాలుష్యం ఉన్న నగరంగా కడప నిలిచినట్లు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇక్కడ 10 పీఎం స్థాయిలో 42 పాయింట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఆ తర్వాత 52 పాయింట్లతో నెల్లూరు రెండో స్థానంలో ఉండగా కర్నూలు, ఒంగోలు (56) మూడో స్థానంలో నిలిచాయి. అత్యంత కాలుష్య నగరంగా విశాఖపట్నం (120) నిలిచింది. అమరావతిలో ఎలాంటి పరిశ్రమలు, నిర్మాణాలు లేకపోయినా కాలుష్యం 71 పాయింట్లుగా నమోదైనట్లు ప్రకటించింది. ఈ విషయంపై నగరపాలక సంస్థ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర రావు మాట్లాడుతూ. ప్రధాన రోడ్లను రాత్రిపూట శుభ్రం చేస్తున్నామని. మిషనరీల ద్వారా ప్రధాన రోడ్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని తెలిపారు. డివైడర్లలో ఉన్న స్థలాన్ని మొక్కలు నాటి కాలుష్య నివారణకు చేపడుతున్నామని తెలిపారు. వీలైనంత వరకు హెూటల్లలో కట్టెల పొయ్యి వినియోగాన్ని తగ్గించామన్నారు రాబోయే రోజుల్లో కట్టెల పొయ్యి నివారణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పొల్యూషన్ తగ్గడానికి ప్రధాన కారణమైనటువంటి వాహనాలు నగరములో తిరగకుండా రింగు రోడ్డు ద్వారా వాహనాలు బయట వెళ్లడం వల్ల నగరంలో కాలుష్యం తగ్గిందన్నారు. అలాగే ఎప్పటికప్పుడు నగరంలో పాత భవనాల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామన్నారు. నగరంలో వ్యర్థాలను కాల్చకుండా దూరప్రాంతాలకు తరలిస్తున్నామని తెలిపారు. నగరంలో ప్రధాన రహదారులు రెండు పూటలా స్వీపింగ్ చేస్తున్నామని వ్యాపార రంగాల వీధులలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.